1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 254 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 18 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 254 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 18 July 2025 PAGES : 8 PRICE : 3/-

# వాణిజ్య చర్చలు.. అమెరికా ప్రతినిధుల భారత పర్యటన రద్దు..



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్ పై అమెరికా భారీగా సుంకాల భారాన్ని మోపిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌ల వేళ.. మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాణిజ్య చర్చల కోసం భారత్‌కు రావాల్సిన అమెరికా బృందం తమ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

ఇటీవల భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలు విధించారు. పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అదనపు 25% టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనికి ముందే అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపి మధ్యంతర ఒప్పందం చేసుకోవాలని న్యూదిల్లీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఇరు దేశాల ప్రతినిధుల మధ్య ఐదు దఫాలు చర్చలు జరిగాయి. ఆరో దఫా చర్చలకు అమెరికా ప్రతినిధులు ఈ నెల 25 నుంచి 29 మధ్య భారత్‌లో పర్యటించాల్సి ఉంది. అయితే, తాజాగా ఆ పర్యటనను వారు రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలకు సంబంధించిన తదుపరి తేదీలు గురించి తెలియలేదు.

వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాలకు సంబంధించిన విషయంలో ఇరుదేశాల మధ్య చిక్కుముడులు నెలకొన్నాయి. ఆరో దఫా చర్చల్లో ఈ చిక్కుముడులు వీడే అవకాశం ఉందని అందరూ భావించారు. ఈ క్రమంలో యూఎస్ ప్రతినిధుల పర్యటన రద్దు కావడం గమనార్హం. ఇక, సుంకాల నేపథ్యంలో ప్రధాని మోదీ (%ఆఖ ఖళిఖిరి%) స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ దేశ ప్రజలకు సూచనలు చేశారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆయన మరోసారి అమెరికాలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. ట్రంప్‌తో కూడా ఆయన భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా ఓట్ల గల్లంతుపై ఉద్యమిస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

దేశవ్యాప్తంగా ఓట్ల గల్లంతుపై ఉద్యమిస్తున్నామని ఏఐసీసీ నాయకుడు గిడుగు రుద్రరాజు అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓట్ల గల్లంతుపై ఇప్పటికే రాహుల్‌గాంధీ ఈసీ దృష్టికి తెచ్చారన్నారు. ఈ వ్యవహారంపై ఇవాళ దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 1న పట్నా సభలో రాహుల్‌గాంధీ పాల్గొంటారని వివరించారు. ఓట్ల గల్లంతుపై రేపట్నుంచి 175 నియోజకవర్గాల్లో నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు.

# వైఎస్ భారతి కూడా ఉచితంగా ప్రయాణించొచ్చు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

వైకాపా అధినేత జగన్ సతీమణి భారతిరెడ్డి కూడా స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చని మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్‌పర్సన్ పీతల సుజాత తెలిపారు. కానీ ఆమెకు రాష్ట్రంలోని చిరునామాతో ఉన్న ఆధార్ కార్డో, గుర్తింపు కార్డో ఉండాలన్నారు. ఉచిత బస్సు పథకంపై విమర్శలు చేయడం వైకాపా నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని -మిగతా 2లో

# జగన్ దేశాన్ని అవమానించారు...

## జాతికి క్షమాపణ చెప్పాలి

### జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

### స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ

### జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం -మిగతా 2లో

# మరింత బలపడిన పుతిన్ స్వరం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)

ఉక్రెయిన్ యుద్ధాన్ని విరమింపజేసే మాట ఎలాఉన్నా తన బలాన్ని, స్వరాన్ని మరింత పెంచుకోవడంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజయం సాధించినట్లు చెబుతున్నారు. చర్చల నిమిత్తం అలాస్కాకు వచ్చిన పుతిన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా స్వాగతించడంతోపాటు రెండు దేశాల మధ్య సంబంధాలను కొనియాడారు. రష్యా బలమైన దేశమని, ప్రపంచంలో రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. శాంతిస్థాపనకు కాల్పుల విరమణను పాటించాలని చెబుతూవస్తున్న ట్రంప్ ఇప్పుడు దానిని వదిలేసినట్లు ఆయన తాజా ప్రకటన చెబుతోంది. దీని బదులు పూర్తిస్థాయి శాంతి ఒప్పందం కుదరడానికే తాను అనుకూలమని ట్రంప్ చెప్పారు. రష్యా చాలాకాలం నుంచి ఇదే చెబుతోంది. యుద్ధం విరమించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ ఇదివరకు రష్యాకు చేసిన బెదిరింపులు ఇప్పుడు వినిపించడం లేదు. 'హడావుడిగా ఏర్పాటుచేసిన అలాస్కా చర్చలు ట్రంప్‌నకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదు. పుతిన్ మాత్రం తాను కోరుకున్నవాటిలో చాలావరకు పొందగలిగారు' అని రష్యాలో బ్రిటన్ మాజీ రాయబారి లారీ బ్రిస్టో విశ్లేషించారు.

**పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి**

అమెరికాకు పుతిన్ వెళ్లడం గత పదేళ్లలో ఇదే తొలిసారి. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించాక పాశ్చాత్య దేశానికి వెళ్లడం కూడా ఇదే ప్రథమం. యుద్ధ నేరాభియోగాలపై పుతిన్‌కు 2023లో అంతర్జాతీయ నేర న్యాయస్థానం అరెస్టు వారెంటు జారీచేసింది. దాంతో ఆయన చేపట్టే విదేశీ పర్యటనలు, ప్రపంచ నేతలతో ఒప్పందాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఎర్రతివాచీ పరిచి ఆయన్ని ట్రంప్ స్వాగతించడంతోపాటు, ఆ సమయంలో యుద్ధవిమానాలు వారి మీదుగా వెళ్లడం చూస్తుంటే పుతిన్‌ను ట్రంప్ ఒక స్నేహితుడిగా భావిస్తున్నట్లు -మిగతా 2లో

# గవర్నర్‌పై స్టాలిన్ విమర్శలు.. మరోసారి బయటపడ్డ విభేదాలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)

తమిళనాడు ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య కొంతకాలంగా అభిప్రాయ భేదాలు కొనసాగుతున్నాయి. తాజాగా అవి మరోసారి బహిర్గతం అయ్యాయి. ప్రతిపక్షాల కంటే గవర్నర్ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రతిపక్షాలు చేసే విమర్శలపై నాకు ఆందోళన లేదు. ఎందుకంటే రాజకీయాల్లో అవన్నీ సహజం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నియమించిన గవర్నర్ రవి.. వారి కంటే చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు. రాజ్‌భవన్‌లో ఉండి అధికార డీఎంకేకు వ్యతిరేకంగా అసత్యాలు ప్రచారం -మిగతా 2లో

# అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు దిల్లీ ఓ నమూనా - ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)

అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు దిల్లీ ఓ నమూనాగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. దేశ రాజధానిలో సుమారు రూ.11వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన హైవే ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. వీటితో దిల్లీ, సమీప ప్రాంత ప్రజలకు ఈ రహదారులు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్నారు. "అధునాతన కనెక్టివిటీ పొందిన దిల్లీ ప్రజలకు అభినందనలు. ప్రపంచం భారత్‌పై ఓ అభిప్రాయానికి రావాలనుకున్నప్పుడు తొలుత దాని చూపు రాజధాని వైపు ఉంటుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశానికి దిల్లీని ఓ నమూనాగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మన ప్రభుత్వం అనేక స్థాయిల్లో కృషి చేస్తోంది. గడిచిన 11 ఏళ్లలో దిల్లీ ఎన్‌సీఆర్‌లో ప్రయాణం సులభతరమైంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు సమీప ప్రాంతాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రెండు కొత్త ప్రాజెక్టులు పూర్తిగా అందుబాటులోకి వస్తే సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్టు వరకు ప్రయాణం సులభమవుతుందన్నారు. అంతకుముందు రోహిణి ప్రాంతంలో మెగా రోడ్ షో నిర్వహించిన మోదీ.. ప్రాజెక్టు పనుల గురించి సమీక్ష జరిపారు.

# కేటాయింపులు జరిగాకే.. మిగులు జలాల అంశంపై చర్చ: భట్టి విక్రమార్క

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశంపై చర్చలుంటాయని భట్టి స్పష్టం చేశారు.

"సముద్రంలోకి వెళ్లే జలాలు అని మాట్లాడటం సరికాదు. గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. -మిగతా 2లో

# కాల్చి చంపడంలో ఉక్రెయిన్ సైనికుడి ప్రపంచ రికార్డ్..

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)



ఉక్రెయిన్ స్నైపర్ యూనిట్ సైనికుడు ఒకరు ప్రపంచ రికార్డు బద్ధలు కొట్టినట్లు కీవ్‌పోస్ట్ పత్రిక ప్రకటించింది. 13,000 అడుగుల కంటే ఎక్కువ దూరంలో ఉన్న రష్యా సైనికులను కాల్చి చంపినట్లు పేర్కొంది. ఇంత దూరం నుంచి గురితప్పకుండా కాల్చడం ఓ ప్రపంచ రికార్డు. స్థానికంగా తయారు చేసిన ఎలిగేటర్ 14.5 ఎంఎం రైఫిల్‌ను వాడి పొక్రొవాస్క్ ప్రాంతంలో ఇద్దరు రష్యన్ సైనికులను నేల కూల్చినట్లు మీడియా పేర్కొంది. ఇందుకు -మిగతా 2లో

## పుతిన్ ఆ ప్రతిపాదనకు అంగీకరించారు: అమెరికా

**ట్రంప్-పుతిన్ మధ్య అలాస్కాలో కీలక భేటీ**
**ఉక్రెయిన్‌కు అమెరికా, యూరప్ దేశాలు నాటో తరహా భద్రతా హామీ**
**రష్యా అంగీకరించిందని వెల్లడించిన అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్**
**రష్యా విషయంలో భారీ పురోగతి సాధించామన్న ట్రంప్**



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)**

యుద్ధం ముగింపుపై త్వరలో కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అత్యంత కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్‌కు 'నాటో' తరహాలో భద్రతా గ్యారంటీ ఇచ్చేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు అమెరికా వర్గాలు వెల్లడించాయి. ఈ హామీ శాంతి ఒప్పందంలో కీలకం కానుందని తెలుస్తోంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పుతిన్‌ల మధ్య అలాస్కాలో జరిగిన రహస్య సమావేశంలో ఈ మేరకు ఏకాభిప్రాయం కుదిరినట్లు అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ తెలిపారు. ఉక్రెయిన్‌లోని అదనపు భూభాగంలోకి రష్యా సైనిక చర్యలు చేపట్టకుండా ఈ ఒప్పందం చట్టబద్ధమైన హామీ ఇస్తుందని ఆయన వివరించారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ, రష్యా విషయంలో ఒక ముఖ్యమైన పురోగతి సాధించామని, త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి యూరప్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు సమాచారం. దీని తర్వాత ఆగస్టు 22న ట్రంప్, జెలెన్‌స్కీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌ల మధ్య త్రైపాక్షిక చర్చలు జరగవచ్చని భావిస్తున్నారు. ఈ వరుస భేటీల నేపథ్యంలో ఆగస్టు 18న యుద్ధం ముగింపు దిశగా ఓ ముఖ్యమైన ప్రకటన వెలువడొచ్చని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)**

ఎన్డీయే తరఫున ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఇవాళ దిల్లీలో సమావేశమైన భాజపా పార్లమెంటరీ పార్టీ బోర్డు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌పేరును ఖరారు చేసినట్టు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు.

1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే అధికారాన్ని ఎన్డీయే పక్షాలు ప్రధాని

## ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలు ఒరిజనల్ గుర్తింపు కార్డులు తప్పనిసరి ఆర్టీసి డిఎం శంకర్రావు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 17)**

స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం స్త్రీ శక్తి పేరుతో ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణానికి తప్పకుండా ప్రతి మహిళ ఒరిజనల్ గుర్తింపు కార్డును తీసుకురావాలని పొదిలి ఆర్టీసి డిపో మేనేజర్ శంకర్రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు వారి వెంట తెచ్చుకున్న ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా ప్రయాణ సమయం నందు కండక్టర్‌కు చూపించి నగదు రహిత టికెట్టు అనగా ఉచిత ప్రయాణానికి జీరో టిక్కెట్ పై ప్రయాణించాలన్నారు. కావున మహిళలందరూ తప్పక వారి ఐడెంటిటీ ప్రూఫ్ అనగా ఆధార్, రేషన్, ఓటర్ కార్డు వీటిలో ఏదైనా ఒక ఐడెంటిటీ కార్డుతో మాత్రమే బస్సులలో ఉచిత ప్రయాణాలకు అవకాశం ఉందని గ్రహించాలని సూచించారు. ఐడెంటిటి కార్డు లేని వారికి చార్జి వసూలు చేసి టిక్కెట్ ఇచ్చి ప్రయాణానికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## వైఎస్ భారతి కూడా ఉచితంగా ప్రయాణించొచ్చు

మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 'ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలు ఆర్థికంగా వృద్ధిలోకి వస్తారు. 74% బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణ అవకాశం లభిస్తోంది. వైకాపా హయాంలో ప్రజలు నరకయాతన పడ్డారు' అని పేర్కొన్నారు.

## జగన్ దేశాన్ని అవమానించారు...

అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మరింత బలపడిన పుతిన్ స్వరం

చెప్పవచ్చని విశ్రాంత కర్నల్ పీర్ డి జోంగ్ చెప్పారు. 'పుతిన్, లార్డ్ ఆఫ్ వార్' అనే పుస్తకాన్ని రచించిన ఆయన ఫ్రాన్స్ అధ్యక్షులకు సహాయకునిగా రెండుసార్లు వ్యవహరించారు. అలాస్కాలో పుతిన్‌కు లభించిన స్వాగతాన్ని రష్యా మీడియా ప్రముఖంగా ప్రచురించింది.

**రష్యా లక్ష్యం నెరవేరినట్లే**

రష్యాపై ఎలాంటి ఒత్తిడి లేకుండా అడ్డుకోవడం ప్రధాన లక్ష్యంగా అలాస్కాకు వచ్చిన పుతిన్ ఆ లక్ష్యం నెరవేర్చుకున్నట్లేనని లండన్‌లోని రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్ అంతర్జాతీయ భద్రత డైరెక్టర్ నీల్ మెల్విన్ చెప్పారు. శాంతిచర్చల తుది దశలో మాత్రమే జెలెన్‌స్కీతో పుతిన్ భేటీ అవుతారని క్రెమ్లిన్ ఎప్పటినుంచో చెబుతోందని, ఇప్పుడు అదే జరగబోతోందని మరో విశ్లేషకుడు చెప్పారు. అమెరికా అధ్యక్షుడు తన పాత్రను పదిలపరచుకుంటూనే బాధ్యతను ఉక్రెయిన్, ఐరోపాలపై నెట్టేసినట్లు కనిపిస్తోందన్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య భారీ రియల్ ఎస్టేట్ ఒప్పందానికి మధ్యవర్తిగా ఉండాలని ట్రంప్ అనుకున్నా నిజానికి ఆయన ఉక్రెయిన్‌పై మాత్రమే ఒత్తిడి తీసుకురాగలిగారని సీనియర్ సలహాదారుడు పియోనా హిల్ చెప్పారు. సైనికపరంగా గెలవలేమని పుతిన్ పూర్తిగా భావిస్తే తప్ప యుద్ధం ఆగదని మాజీ రాయబారి బ్రిస్టో అంచనా వేస్తున్నారు.

## గవర్నర్‌పై స్టాలిన్ విమర్శలు.. మరోసారి బయటపడ్డ విభేదాలు

చేస్తున్నారు. రాష్ట్రం ప్రతిపాదించిన బిల్లులను ఆయన ఆమోదించరు. తమిళ గీతాన్ని అగౌరవపరుస్తారు. కానీ, రాష్ట్రంలో విద్య, శాంతి భద్రతలు, మహిళ భద్రతపై నిరాధారమైన ఆరోపణలు చేసి భయాందోళనలు సృష్టిస్తారు' అని ఆరోపించారు.

ఈ సందర్భంగా తమిళనాడు దేశంలోనే అగ్ర రాష్ట్రమని కేంద్ర గణాంకాలే చెబుతున్నాయని స్టాలిన్ పేర్కొన్నారు. దీంతో ప్రజా వేదికలపై గవర్నర్ అసహనం వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తమ గవర్నర్ ద్వారా తమిళనాడులో చౌకబారు రాజకీయాలు చేస్తోందన్నారు. ఇటీవల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగించిన రవి.. రాష్ట్రంలో మహిళల భద్రత, యువత మాదకద్రవ్యాల వినియోగం సహా పలు అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను డీఎంకే నేతలు నాడే తిప్పికొట్టారు. తాజాగా సీఎం స్టాలిన్ కూడా స్పందించినట్లైంది.

## కేటాయింపులు జరిగాకే.. మిగులు జలాల అంశంపై చర్చ: భట్టి విక్రమార్క

ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాతే ప్రాజెక్టులు కట్టుకుంటే న్యాయంగా ఉంటుంది. రాజకీయ ప్రయోజనాల కంటే మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. మా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగులు జలాలుంటే వాడుకోవచ్చు. మా అవసరాలు తీరకుండా దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే కేటాయింపుల్లో సమస్య వస్తుంది"అని భట్టి అన్నారు.

## కాల్చి చంపడంలో ఉక్రెయిన్ సైనికుడి ప్రపంచ రికార్డ్..

కృత్రిమమేధ, డ్రోన్ సాయం తీసుకొన్నాడు. ఆగస్టు 14వ తేదీన ఈ ఘనత సాధించాడని మిలిటరీ జర్నలిస్టు యూరి బుటోస్వ్ వెల్లడించారు. పుతిన్-ట్రంప్ అలాస్కాలో భేటీ కావడానికి ఒక్క రోజు ముందు ఈ రికార్డు నెలకొల్పడం గమనార్హం. ఇటీవల కాలంలో పొక్రొవొస్క్ ప్రాంతంపై రష్యా దాడులు గణనీయంగా పెరిగాయి. ఈ పట్టణంలో దాదాపు 60,000 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు.

గతంలో అత్యధిక దూరంలో లక్ష్యాన్ని ఛేదించిన చేసిన రికార్డు కూడా 58 ఏళ్ల ఉక్రెయిన్ స్నైపర్ పేరిటే ఉంది. అతడు నాడు 12,400 అడుగుల దూరంలోని రష్యా సైనికుడిని హతమార్చాడు.

## ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ



**జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు**
**ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని**
**వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం**
**ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం**
**నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన**
**సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం**

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 17)**

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.

ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

## శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)**

కృష్ణాష్టమి పండుగ సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 16వ తేదీన నగరంలోని శ్రీకృష్ణుడి నగర ఊరేగింపు జరుగుతుందన్నారు. రెండో రోజు ఆదివారం హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆ పేద విద్యార్థులకు భోజన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కటారి శంకర్ యాదవ్, మహిళా నాయకురాలు రావులపల్లి ధనలక్ష్మి యాదవ్, జాజుల శ్రీనివాస్ యాదవ్, అరవ శ్రీనివాస్ యాదవ్, కేతన బోయిన పెద్దన్న యాదవ్, కుట్టు బోయిన శ్రీనివాస్ యాదవ్, పెయింట్ పల్నాటి విష్ణు యాదవ్, ఛదరబోయిన రమేష్ యాదవ్, ఆవల అనిల్ యాదవ్, చింతలపూడి అనిల్ కుమార్ యాదవ్, కృష్ణ యాదవ్, ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజర్ కమిటీ కుట్టుబోయిన కోటి యాదవ్, తుమ్మకూరు హనుమంతరావు దొర, కుట్టబోయిన సురేష్ యాదవ్, రావులపల్లి శ్రీహరి యాదవ్, కుట్టు బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, చిన్ని, ఎలా బత్తుల సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బారులు తీరిన రెస్టారెంట్లు

## కల్తీ ఆహారంతో విచ్చలవిడిగా విక్రయాలు

### మామూళ్ళ మత్తులో సంబదీత అధికారులు
### ఆయుల్ కల్తీ అంతా కల్తీ రోగాల బారిన ప్రజలు







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 17)**
అధికారుల నిర్లక్ష్యం ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న రెస్టారెంట్ల వ్యాపారులు కల్తీ వ్యాపారం విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు మెండుగా వినబడుతున్నాయి. ఎందెందు వెతికిన అందందు కలదు అన్నట్టు జోరుగా కల్తీ ఆహారం విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపారులకు డబ్బు సంపాదనే ప్రధానమనుకొని కల్తీ ఆహారం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలేమో వారికి పట్టవు. ఒకవేళ ప్రభుత్వ అధికారులకు తెలిసిన వారు పట్టించుకోరు. ఇలా కల్తీ ఆహారం తయారు చేయడం తప్పు అని చెప్పాల్సిన అధికారులు లంచం పేరుతో నాలుగు రూపాయలు చేతిలో పడేసరికి మాకేమీ తెలియదు అన్నట్టు వెళ్ళిపోతున్నారు. దానికి ఫలితంగా ప్రజల ఆరోగ్యం గాల్లో దీపంలా మారుతుంది.

**ఎర్రగొండపాలెం పట్టణ ప్రాంతంలో...**

ఎర్రగొండపాలెం పట్టణ ప్రాంతంలో అధికారులు నిద్రపోతున్నారు. మరికొందరు అధికారులు మామూలు లకు తెగబడుతున్నారని ప్రజల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెస్టారెంట్లు. బిర్యాని సెంటర్లు. హొటల్లు ఏర్పాటు చేయాలంటే. ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్సీ తప్పనిసరిగా తీసుకోవాలి. ఒకవేళ లైసెన్సీ లేకపోతే తనిఖీల్లో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్ సేఫ్టీ కమిషన్ ద్వారా క్రిమినల్ కేసులు ఫైల్ చేస్తారు. నేరం రుజువైతే ఆరు నెలల జైలు శిక్షతోపాటు ఐదు లక్షల జరిమానా విధిస్తారు. ఆహార పదార్థాల తయారీకి టేస్టింగ్ సాల్ట్ వాడకూడదు. రోజువారి వాడే ఉప్పునే వాడాలి. ఈ నిబంధనలను హొటల్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు పాటించడం లేదు. రకరకాల కల్తీ వస్తువులు వాడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. వంట ఉండే వ్యక్తి వడ్డించే వ్యక్తులకు సంబంధిత హొటల్ యజమాని డాక్టర్ సర్టిఫికెట్టు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది చాలా చోట్ల అమలు కావటం లేదని ప్రజలు అంటున్నారు.

**పరిశుభ్రత ఏదీ..**

పెద్ద పెద్ద హొటల్లు కొన్ని రెస్టారెంట్లు వాటిల్లో పరిశుభ్రత పాటించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఒకరోజు తయారుచేసిన ఆహార పదార్థాలు ఫ్రిజ్లో ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. మాంసం సహితం ఇదేవిధంగా ఫ్రిజ్లో ఉంచి వండి పెడుతున్నారు. మాంసపు ఆహార పదార్థాలు ఎర్రగొండపాలెం పెద్దారవీడు త్రిపురాంతకం పుల్లలచెరువు మండలాల్లోని గల నాన్ వెజ్ హొటల్లో కుళ్ళిన మాంసం బిర్యాని విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. రాత్రి 10 నుంచి 11 గంటల వరకు మటన్ చికెన్ ఆహార పదార్థాలు బిర్యానీ మిగిలిన వాటిని ఫ్రిజ్లో భద్రపరిచి తెల్లవారు గానే దానినే మాంసం చికెన్ బిర్యాని విక్రయాలకు ఉంచుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాన్ వెజ్ హొటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు శానిటైజర్ అధికారులు శానిటైజ్ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదని చెప్పవచ్చు.

# పొదిలి మానవత శాఖ నూతన భవనం ప్రారంభం

### దాతలకు ఘన సన్మానం

### మానవత సేవల పై జిల్లా, మండలాల కమిటీ సభ్యుల సమీక్ష







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 17)**
పొదిలి మానవత శాఖ నూతన భవనాన్ని ఆదివారం మానవత వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ రామచంద్రారెడ్డి, స్థలదాత వెలిశెట్టి వెంకటేశ్వర్లుత సంయుక్తంగా ప్రారంభించారు. పై అంతస్తు భవనాన్ని ప్రముఖ వ్యాపార వేత్త, ఏపీఆర్ గ్రూప్స్ చైర్మన్

# కంటి వెలుగులేవీ..?

### ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాల్లో నిలిచిన పరీక్షలు
### ఇబ్బందులు పడుతున్న పేదలు





**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 17)**
నిరుపేదలకు కంటి వెలుగులు అందించే ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాల సేవలు కొన్ని రోజులుగా నిలిచిపోయాయి. గత ఏడాది సెప్టెంబర్ 4వ తేదీతో అపోలో సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ముగిసింది. ఒప్పందాన్ని పునరుద్ధరించకపోవడంతో కంటి పరీక్షలు ఆపేశారు. 17వ తేదీ వరకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. క్రమంగా ఈ-ఐ కేంద్రాల్లోని వైద్య పరికరాలు, సామగ్రిని తరలిస్తున్నారు. ఆప్తమాలజిస్టు సేవలు కూడా అందుబాటులో లేవు.

**2018 లో ప్రారంభం..**

పేద, మధ్యతరగతి వర్గాలకు కంటి వైద్య సేవల్ని చేరువ చేయాలనే మంచి ఉద్దేశంతోనే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018 ఫిబ్రవరిలో ప్రభుత్వం, అపోలో సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని ఈ-ఐ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో విజన్ అసిస్టెంట్ లేదా ఆప్తాల్మిక్ అసిస్టెంట్, ఎక్విప్‌మెంట్ అసిస్టెంట్లను నియమించారు. వీరిని సమన్వయం చేసేలా జిల్లా స్థాయి పర్యవేక్షకుడిని నియమించారు. ప్రతి కేంద్రంలో కంటి పరీక్షలకు సంబంధించి పరికరాలు, కంప్యూటర్ టేబుల్, బీరువా, కుర్చీలు ఏర్పాటు చేశారు. రోజూ పరీక్షలు చేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేశారు.

**కంటి పరీక్షలు నిర్వహిస్తూ..**

ఈ-ఐ కేంద్రాల్లో గల పరికరాలతో కంటి శుక్లాలకు పరీక్షలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఉన్న సమస్యలే కాకుండా రానున్న కాలంలో ఎదురవడానికి అవకాశం ఉన్న సమస్యలను కూడా ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)**
క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు, సిద్ధార్థ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో ఒంగోలులోని డాక్టర్ పి ఆనంద్ మినీ స్టేడియం నందు జరుగుతున్న జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు అధ్యక్షత వహించారు,అనంతరం దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు వేదికగా జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల నుంచి 700 మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషదాయకమని అన్నారు, క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడలకు 3శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల ప్రాధాన్యత మరింత పెరగాలని సంకల్పంతో ప్రభుత్వం అందుకు అనుగుణంగా ముందుకు అడుగులు వేస్తుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో ఒంగోలులో ఇండోర్ స్టేడియం తో పాటు క్రికెట్ స్టేడియం ను ఏర్పాటు చేసేందుకు

## కంటి వెలుగులేవీ..?

ఆధార్ నెంబర్ నమోదు చేసుకొని పరీక్ష నిర్వహించి వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరిచేవారు. గుత్తేదారు సంస్థ అపోలో చైన్నై ఆసుపత్రి వర్గాలు ఆ వివరాలను పరిశీలించి తగిన సూచనలు చేస్తూ వెంటనే సమాచార ఇచ్చేవారు. దీంతో కార్పొరేట్ పద్ధతిలో నేత్ర పరీక్షలు, చికిత్స చేయడం వల్ల ఎంతో మందికి ఈ–ఐ కేంద్రంపై నమ్మకం కలిగింది. శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నా ఇక్కడి ఆప్తమాలజిస్టు సూచనల మేరకు జిల్లా ఆసుపత్రిలో నిర్వహించే వారు. రోజూ 20 నుంచి 30 దాకా రోగులు వచ్చేవారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ఇక్కడికి వచ్చి పరీక్షలు చేయించుకునే వారు. కళ్లజోళ్లు కావాల్సిన వారు కావాల్సిన మోడల్ ఎంపిక చేసుకునే వెసులుబాటు కూడా ఉండేది. ప్రస్తుతం అలాంటి సేవలు నిలిచిపోయాయి. అలవాటు ప్రకారం నేత్ర పరీక్ష కోసం వచ్చిన వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు.

**రెండు వారాల్లో కళ్లద్దాలు..**

అన్ని రకాల పరీక్షలు చేసిన అవసరమైన వారికి రెండు వారాల్లోపే కళ్లద్దాలు అందించేవారు. బయట అదే కళ్లజోడు పొందాలంటే రూ.1500 నుంచి రూ.2,500 వరకు వెచ్చించాల్సిన పరిస్థితి. దీంతో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాలకు గ్రామీణుల నుంచి ఆదరణ పెరిగింది. కళ్లలో పొరలు, శుక్లాల సమస్యలు ఉన్న వారిని గుర్తించి మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించారు. ఒప్పంద గడువు పొడిగించకపోవడంతో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల్లో ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు జీవనోపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ తమ సేవల్ని కొనసాగిస్తారనే ఆశ వారిలో ఉంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆర్థికంగా భారమే**
**సుబ్బారెడ్డి, మార్కాపురం**

కంటి పరీక్షలు చేయించుకునేందుకు ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉండేది. అది మూతపడడంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఇది ఆర్థికంగా భారం అవుతుంది. ప్రస్తుతం 15 సంవత్సరాలు పైబడిన వారికి సైతం కళ్లజోడు అవసరం అవుతుంది.

**కంటి పరీక్షలు నిర్వహించాలి**
**వెంకటేశ్వర్లు, పొదిలి**

ఎప్పటిలాగే ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేయాలి. ఈ–ఐ కేంద్రాల్లో ఎందరో పేదలు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా కళ్లద్దాలు పొందుతున్నారు. వీటిని నిలిపివేయడంతో పేదలకు భారంగా మారనుంది.

# బారులు తీరిన రెస్టారెంట్లు



దీంతో నాన్ వెజ్ హొటల్ లలో తీరు ఆడింది ఆట పాడింది పాటగా తయారయింది. రకరకాల పేరిట బిర్యాని చికెన్ మటన్ హొటల్లు కాకుండా కాలేజీలలో కూడా ఫుడ్ కోర్టులు జోరుగా పిలుస్తున్నాయి. కల్తీ నూనె కల్తీ మాంసం కల్తీ ఆహార పదార్థాలతో రకరకాల పేరిట మటన్ చికెన్ బిర్యానీ విక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పలు హొటల్లో ఈత సంఘం కొనసాగుతున్నప్పటికీ ఏనాడు అధికారులు ఈ హొటల్లో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఎమర్జెన్సీ సేవలు మాదిరిగానే హొటలలో ఫోన్ ద్వారా ఆన్లైన్లో బిర్యాని మటన్ చికెన్ పార్సిల్లు ఇంటికే చేరవేస్తున్నారు. చిన్న పెద్ద హొటల్లు రెస్టారెంట్లు దాబాలు చేట్స్ నోట్స్ షాపులు అన్ని కలుపుకొని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఎర్రగొండపాలెం పులల చెరువు త్రిపురాంతకం పెద్దదోర్నాల పెద్దారవీడు మండలాల్లో కలిపి 100 పైగా ఉన్నాయి. వీటితో వ్యాపారస్తులుకు ప్రతి సంవత్సరం కోట్లది రూపాయల వ్యాపారం జరుగుతుంది. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడొచ్చు అని ప్రజల పేర్కొంటున్నారు. అధిక శాతం మురుగునీటి కాలువలు చెత్తకుప్పల పక్కనే వీటిని నిర్వహిస్తున్న ఇదేమిటి అని అడిగే నాధుడు కరువయ్యారు.

**ఆహారం కల్తీతో అనారోగ్యం...**

పాలల్లో చిక్కదనం కోసం నాసిరకం పాల పౌడర్లు యూరియా పిండి నూనె నీళ్లు కలిపి తినే ఆహారంగా మార్చి విక్రయిస్తున్నారు. ఇనుప రజను రంపపు పొట్టును టీ పొడిలో కలపడంతో ఊపిరితిత్తులు పాడై పోయే ప్రమాదం ఉందని చెప్పవచ్చు. జంతువుల కళేబరాల నుంచి సేకరించిన ఎముకలను బట్టిల్లో అత్యధిక ఉష్ణోగ్రత పై మరిగించి తీసిన ద్రావణాన్ని వంట నూనెలో కలిపి విక్రయిస్తున్నారు. దీంతో జీర్ణకోశ తోపాటు పలు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఆరోగ్యకరమైన జంతు మాంసాన్ని 24 గంటల్లోపే వినియోగించాలి. చాలా హొటల్లో చనిపోయిన జంతువులు మాంసాన్ని ఎక్కువ కాలం నిలువ ఉంచిన మాంసాన్ని విక్రయిస్తున్నారు. చికెన్ మటన్ బిర్యానీలు తందూరి చికెన్ లలో కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఎక్కువగా హానికర రంగులు వాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి ప్రజలను రోగాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు. క్రీడల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో దోహదపడుతుందని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతను క్రీడాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ,సిద్ధార్థ కరాటే డు అకాడమీ అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ,కరాటే అకాడమీ ఉప అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు,మండవ సుబ్బారావు,ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు కుర్ర భాస్కర్ రావు,కరాటే అసోసియేషన్ సభ్యులు శాస్త్రి,నల్లూరి జయప్రకాష్, పోతినేని శ్రీనివాసరావు, బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు,అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు,ఈ సందర్భంగా సిద్ధార్థ కరాటే డు అకాడమీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఘనంగా సత్కరించారు.










# పొదిలి మానవత శాఖ నూతన భవనం ప్రారంభం







ఆవుల కృష్ణారెడ్డి ప్రారంభించారు. తొలుత మానవత శాఖ నూతన భవనానికి వెళ్లే సిమెంట్ రోడ్డును పేర్ల శ్రీనివాసరావు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు సంయుక్తంగా ప్రారంభించారు. నూతన భవన శిలాఫలకాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. మానవత నూతన అంబులెన్స్‌ను దాతలు పేర్ల శ్రీనివాసరావు, రవ్వ సుబ్బారావులు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి ప్రజలకు అంకితం ఇచ్చారు. దాత గొలమారి చెన్నారెడ్డి సమకూర్చిన ఫ్రీజర్ బాక్సును ఆవుల కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల ఆవరణలోని దివంగత మువ్వల శ్రీహరిరావు విగ్రహానికి మానవతా సేవా సంస్థ ప్రతినిధులు పూలమాల అలంకృతులను చేసి స్మరించుకున్నారు. విలువలు గల వ్యక్తిగా ఈ






ప్రాంతానికి మువ్వల శ్రీహరిరావు చేసిన సేవలను గుర్తు చేశారు. వారి కుమారుడు మువ్వల పార్థసారథి మానవతా సంస్థకు చేస్తున్న సేవలను రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి కొనియాడారు. నూతన భవనంలో సామూహిక ప్రార్ధనలు చేశారు. అనంతరం భవన నిర్మాణానికి వివిధ రకాలుగా సహాయ, సహకారాలు అందజేసిన దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మరి కొంతమంది దాతలను త్వరలో సన్మానించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం మానవతా జిల్లా శాఖ కమిటీ సమావేశం జరిగింది. గత ఏడాదిగా వివిధ శాఖల్లో మానవత సేవల పై జిల్లా, మండలాల కమిటీ సభ్యులు సమీక్ష జరిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి చిట్టెం కృష్ణారావు అల్పాహారం దాతగా అందరికీ ఆతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ప్రతినిధులు మువ్వల పార్థసారథి, కల్లం సుబ్బారెడ్డి, కాటూరి వెంకటనారాయణ బాబు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, సామంతపూడి నాగేశ్వరరావు, బండి అశోక్, కె ఎలమందరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, ఎస్ శ్రీనివాసులురెడ్డి, జి చెన్నారెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బి సుమంత్, బీవీ రెడ్డి, బి విజయలక్ష్మి, వి శిరీష రమణారెడ్డి, సోమిశెట్టి శ్రీదేవి, కిరణ్మయి, వి శ్యామల, మల్లికార్జునరావు, షేక్ రసూల్ మహమ్మద్, యక్కలి శేషగిరిరావు, చలువాది బదిరీ నారాయణ, రవ్వా శ్రీను, మీడియా ప్రతినిధి షేక్ బాజీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, సభ్యులు, దాతలు, సేవకులు పాల్గొన్నారు.







# 24న ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 3వ మహాసభలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మూడో మహాసభలు ఆగస్టు 24న ఒంగోలులో జరుగుతున్నాయి. జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీడియా సమావేశంలో తెలిపారు. ఈరోజు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ మీడియా సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగంటేనపల్లి శ్రీనివాసులు , సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు , రవాణా రంగం నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, ఎస్టీ బ్లఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి దాసరి మల్లికార్జునరావు , ఆహ్వాన సంఘం నాయకులు మున్వర్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా వారితో గంటేనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఒంగోలు జరగటం చాలా సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరపటానికి రెండు మూడు ముఖ్యమైన కారణాలు ఉన్నాయన్నారు. ఒకటి 1975 , 80 ప్రాంతంలో ఒంగోలు నగరంలో ప్రవేట్ బస్సు ఆపరేటర్స్ , డ్రైవర్స్ సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించి విజయం సాధించడం జరిగింది. అలానే సింగరాయకొండ పట్టణంలో వేలమంది మోటార్ వర్కర్స్ కార్మిక సమస్యల మీద పెద్ద ఎత్తున పోరాడి విజయం సాధించడం జరిగింది. ఈ రెండు పోరాటాలు ప్రకాశం జిల్లాలో రవాణా రంగం అభివృద్ధి చేయడానికి విస్తరించడానికి బాగా తోడ్పడ్డాయి. అనంతరం ఆర్టీసీ డిపోలో స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు కూడా పునాదులు ఏర్పడ్డాయి. ఇవన్నీ పోరాటం జరిగిన తర్వాత ప్రకాశం జిల్లాలో రవాణారంగం వేగంగా అభివృద్ధి చెందింది. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ రవాణా రంగ కార్మికుల పట్ల చాలా చిన్న చూపు చూస్తున్న పరిస్థితి కనపడతా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకు వచ్చి జరిమానాలు శిక్షలు , పెనాల్టీలు పెంచడం జరిగింది. దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జిల్లాలో ఉద్యమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్టం మరియు , బిఎన్ఎస్ చట్టం తీసుకొచ్చి మరింత రవాణా కార్మికుల్ని కృంగదీసింది .దీనికి వ్యతిరేకంగా ఈ జిల్లాలో పెద్ద ఉద్యమం జరుగుతా ఉంది. ఈ జరుగుతున్న నేపథ్యంలోనే తెలుగుదేశం ప్రభుత్వం గ్రీన్ టాక్స్ రద్దు చేయడం జరిగింది. ఇది లారీ కార్మికులకి ఒక వరంగా రాష్ట్ర ప్రభుత్వం చేసింది .ఇంకా అనేక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది. ఒంగోలు నగరంలో పర్మినెంట్ స్టాండ్ కోసం ఆర్టీవో అధికారులు పోలీసు అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా వేలమంది ఉద్యమం నిర్వహించినటువంటి గడ్డ ఒంగోలు నగరం. అందువల్ల ఒంగోలు నగరంలో ఈ మహాసభలు నిర్వహించడం చాలా సముచితం అని చెప్పి ఇక్కడ నిర్ణయం తీసుకొని జరపడం అనేది జరుగుతుంది. 24వ తేదీ ఒంగోలు కాపు కళ్యాణ మండపం నందు ఉదయం ఎనిమిది గంటలకి మహాసభలు ప్రారంభమవుతుంది. ఈ మహాసభల్లో రవాణా రంగం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి జనాబ్దేవ్, ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మయ్య , రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు ఎన్ శివాజీ , ముజఫర్ అహ్మద్ , కే దుర్గారావు తదితరులు పాలాగొంటున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు , ఎం రమేష్ , జివి కొండారెడ్డి , పి .కల్పన , చీకటి శ్రీనివాసరావు ,తంబి శ్రీనివాసులు , టీ మహేష్ తదితరులు ఈ మహాసభలో పాల్గొంటారు. మహాసభలో రవాణా రంగ కార్మికుల సమస్యలు చర్చించి రాబోయే రోజుల్లో పోరాట కార్యక్రమం తీసుకోవడానికి మహాసభలు వేదికగా ఉన్నాయి. ప్రకాశం జిల్లాలోని అభ్యుదయ నాయకులు, ముఖ్యులు ప్రజలందరూ కూడా మంచి సహకారం అందిస్తామన్నారు మహాసభ అయిపోయేంత వరకు ఈ సహకారం కొనసాగించాలని చెప్పి కోరుతా ఉన్నాం.

# పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించాలి

**త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి**

**మద్దిపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్**

**పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ - సిబ్బంది పని తీరుపై ఆరా**










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి మద్దిపాడు పోలీస్ స్టేషన్ ను ఆదివారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్స్, సీడీ ఫైల్స్, తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. మిస్సింగ్ కేసులు పాత పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. గ్రేవ్ కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, తగిన సాక్షాదారాలతో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చేయాలన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కనుక దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యలు తీసుకోవాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంకా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్ఐ బి శివరామయ్య, సిబ్బంది ఉన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

మద్దిపాడు మండలం నందిపాడు గ్రామ అంబేద్కర్ కాలనీలో ఆదివారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ పాల్గొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు, కొర్రపాటి మాధవరావు, మండవ ప్రతాప్, గడ్డం రవి, రాయపాటి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవ కార్యక్రమాలకు హాజరైన మార్కాపురం ఎమ్మెల్యే కందుల








(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 17)

మండలంలోని వివిధ గ్రామాలలో శ్రావణమాసంలో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమాలకు మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా మండలంలోని సీతా నాగులవరం గ్రామంలో తాడికొండ వారి వివాహ మహోత్సవం, తర్లుపాడులోని గోసువారి వివాహ మహోత్సవానికి, చిన్నారెడ్డి పల్లెలో కుందురు వారి వివాహ మహోత్సవానికి, కలుజువ్వలపాడులో షాదీ ముబారక్ వారి వివాహ మహోత్సవానికి, జగన్నాథపురంలో ముక్కెర వారి వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఎంపిటిసి గోపీనాథ్ చౌదరి, కుందూరు కాశిరెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, మేకల చిన్నచిరెడ్డి, మేకల వెంకట్, రాజారామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ ఆకుపాటి







(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 17)

పామూరు టౌన్ వడ్డేపాలెం (రాం నాగర్ 2) నందు ఇర్ల రమేష్ కుమారుడు నవీన్ వివాహ వేడుకల్లో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట జయరామ్, సన్నీ, లాక్కనబోయిన వెంకటరావు (పులి), తదితరులు పాల్గొన్నారు.

**కర్నా శ్రీనివాసులు వివాహ వేడుకలో....**

కర్నా శ్రీనువాసులు వివాహ వేడుకలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట శీలం గురునాథం, లాక్కనబోయిన వెంకటరావు (పులి), సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నుబోయిన చంద్రకళ వివాహ వేడుకలో....**

పామూరు పట్టణంలోని బెస్తా కాలనీ నందు చెన్నుబోయిన చంద్రకళ వివాహ వేడుకలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# చందు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కదిరిని కలిసిన మాజీ ఏఎంసి చైర్మన్ ఘనశ్యాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

ఒంగోలు నగరానికి ఆదివారం విచ్చేసిన అమెరికన్ ప్రోగ్రసీవ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాప అధ్యక్షులు చందు శ్రీనివాస్, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావులను మాజీ ఏఎంసి చైర్మెన్ అయినాబత్తిన ఘనశ్యాం మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూల్ రోడ్ లోని తులసి రామ్ హాల్ సెంటర్ సమీపంలోని ఎ గ్రాండ్ హోటల్‌లో చందు శ్రీనివాస్, బాబూరావులు స్థానిక పరిస్థితులను ఘన శ్యామ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చందు శ్రీనివాస్, కదిరి బాబురావులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.

ఘనశ్యాం వెంట బాలకృష్ణ, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానధనులుగా సంస్కృతీ పారాయణులుగా ఎదగాలి

## చిన్మయా మిషన్ స్వామీజీ సత్యాత్మానంద

## శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులకు శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

బాల, బాలికలను చిన్నప్పటి నుంచే విజ్ఞాన నిధులుగా సంస్కృతీ పరాయణులుగా సదాచార సంపన్నులుగా భారతీయతకు ప్రతిరూపాలుగా తీర్చిదిద్దాలనే తపనతో చిన్మయ మిషన్, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంయుక్త నిర్వహణలో నిర్వహణలో బాల బాలికలకు ప్రతి ఆదివారం శిక్షణా తరగతుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఎంతైనా అభినందనీయులని ఒంగోలు చిన్మయా మిషన్ నిర్వాహకులు సత్యాత్మానంద స్వామీజీ పేర్కొన్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో శాల భవనంలో ఏర్పాటైన బాల విహార్ శిక్షణా తరగతుల ప్రారంభంభోత్సవ కార్యక్రమంలో సత్యాత్మా నంద పాల్గొని ప్రసంగించారు. బాల విహార్ శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులలో సానుకూల దృక్పథం ఏర్పడడంతోపాటు నైతికవిలువలు క్రమశిక్షణ దేశభక్తి పెంపొందుతాయని సత్యాత్మానంద వివరించారు. శ్రీగిరి దేవస్థానం కార్యనిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు శ్రీగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మిత విశేషాలను ఆలయం నిర్మాణం వెనుక ఆలూరు వెంకట రమణారావు కృషిని వెల్లడించారు. విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు అవసరమైన వస్తువులను సమకూర్చేందుకు సి వి రామకృష్ణారావు తన సంసిద్ధతను వ్యక్తం చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ చిన్మయ మిషన్ తోడ్పాటుతో బాలబాలికలకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్మయ మిషన్ కు చెందిన బ్రహ్మచారి హరీష్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత నేర్పడంతో పాటు వారు పోటీ పరీక్షలలో విజయం సాధించేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు, ఆలూరు వంశీ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఆలూరు జై శంకర్ సంచాలకత్వం వహించారు. విద్యార్థులు చక్కటి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను సాధించేలా తాము కృషి చేస్తామని వెల్లడించారు. శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా భగవద్గీత శ్లోకాలను వల్లె వేయించారు. శ్రీగిరి వేద పండితులు పి భాను ప్రకాశ శర్మ , శ్రీగిరి దేవస్థానం అర్చకులు తదితరులు నిర్వహణా సహకారం అందించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు వారికి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు.







---

# ట్రాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 17)

దశాబ్ధాల కల వరికపూడిశెల పూర్తి చేయకుంటే తన పదేళ్ల రాజకీయ జీవితం వ్యర్థమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాచర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ టాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ర్యాలీలో మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 500 టాక్టర్స్ తో రైతులు పోటెత్తారు. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి మార్కెట్ యార్డ్ వరకు సాగిన ట్రాక్టర్స్ ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న రైతులకు స్వయంగా ట్రాక్టర్స్ ను నడిపి ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి అభివాదం చేశారు. స్థానిక రింగురోడ్, పార్క్ సెంటర్, బస్టాండ్, చంద్రవంక బ్రిడ్జి, నెహ్రూ నగర్ మీదుగా మాచర్ల మార్కెట్ యార్డ్ వరకు సాగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ. రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ లావు ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడారు.

**వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తే తన లక్ష్యం**

పదేళ్ల రాజకీయ జీవితంలో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల వరికిపూడిసెల ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే లక్ష్యమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లాలంటే సాగు, తాగునీరు కీలక పాత్ర పోషిస్తుంటాయని, అవి పుష్కలంగా ఉండాలంటే అందుకు తగిన విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించామన్నారు. వరికిపూడిసెల, జల్ జీవన్ మిషన్ ద్వారా వాటర్ గ్రీడ్ ను పూర్తి చేస్తే. ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలానే రైతు ఉత్పత్తులను జిల్లా మార్కెట్ యార్డుకు తరలించేందుకు అణువుగా నియోజకవర్గంలో అనేక రహదారులను కలుపుతూ, రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్మాణాలకు రూ. 2,500 కోట్లు ఖర్చు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని, ప్రాజెక్టులు మొత్తం వరద నీటితో నిండి జలకల సంతరించుకున్నాయని వివరించారు. సూపర్ సిక్స్ హామీలని అమలవుతున్నాయని, రైతుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు.

**రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్‌రెడ్డి**


రైతు సంక్షేమానికి తిలోదకాలు వదిలి , రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్‌రెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజుగా జగన్‌రెడ్డి రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూత అందిందని వివరించారు. బూటకపు ఓదార్పులు, దగాకోరు ధర్నాలతో జగన్ రెడ్డి అనేక కుట్రలకు పాల్పడుతున్నారని, వాటిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని విమర్శించారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పెద్ద ఎత్తున టాక్టర్స్ తో తరలివచ్చిన ప్రతి ఒక్క రైతుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి రైతులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా నాగభైరవ పురస్కార ప్రధానోత్సవం 2025

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)


డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు గారి పేర ప్రతి సంవత్సరం చేసినట్లే ఈ సంవత్సరం కూడా నాగభైరవ సాహిత్య పీఠం పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రధానం చేసింది. ఈ సభకు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. (ఆగస్టు 17వ తేదీ) ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీనటులు రఘుబాబు మాట్లాడుతూ నాగభైరవ కోటేశ్వరరావుని తాను చిన్నప్పుడు తాత అని పిలిచే వాడనని అంటూ వారితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తూచ తప్పకుండా నాగభైరవ కోటేశ్వరరావు పేరిట పురస్కారాలను ప్రదానం చేయడం సముచితంగా ఉందని తెలియజేస్తూ ,ఈపనిని మనస్ఫూర్తిగా చేస్తున్న ఆదినారాయణను అభినందించారు. మరొక అతిథిగా పాల్గొన్న శ్రీఈదర హరిబాబు మాట్లాడుతూ చరిత్ర ప్రసిద్ధి గాంచిన కోటేశ్వరరావు పేరిట అమూల్యమైన పుస్తకాలకు పురస్కారాలను అందించడం ఎంతో బాగుందని పేర్కొన్నారు. తర్వాత కళామిత్రమండలి అధ్యక్షుడు డా.నూనె అంకమ్మరావు నాగభైరవ గురించి ప్రసంగిస్తూ సంస్కారవంతమైన కదిలించే కవిత్వాన్ని కళ్ళముందుంచి ఆయన కవిత్వమే ఊపిరిగా బతికారని , పద్యాన్ని హృద్యంగా, గద్యాన్ని సేద్యంగా సమపాళ్లలో రంగరించి రచనలు చేసిన గొప్ప సాహితీవేత్త నాగభైరవ అని కొనియాడారు. శ్రీ వీరవల్లి సుబ్బారావుసాహిత్యపీఠం చేస్తున్న సాహిత్యసేవను అభినందించారు. కుర్రా ప్రసాద్ బాబు నాగభైరవతో తన పరిచయాన్ని వివరించారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు కళా పురస్కార గ్రహీత కె.కె.ఎల్ స్వామి గురించి, డాక్టర్ నూనె అంకమ్మరావు నాగభైరవ ఆత్మీయ పురస్కార గ్రహీత గిరిబాబు గురించి, సాహిత్య పురస్కార గ్రహీతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి (నెత్తురునది) గురించి తేళ్ళ అరుణ, కోనేరు కల్పన (దర్పణం) గురించి డాక్టర్ బీరం సుందరరావు విపులంగా చెప్పారు. పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ పురస్కార ప్రదాతలు గుళ్ళపల్లి సుబ్బారావు, చుండి వెంకన్నరావులు అనువాదం ప్రక్రియలో బహుమ తులు పొందిన రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కోనేరు కల్పనలకు వరుసగా రూ.10,000, రూ.5,000, చొప్పున నగదు బహుమతులతో సన్మానం చేశారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, చుండి బేబీ సుజాతలు కలిసి నాగభైరవ కళా పురస్కారం రూ.10,000 కె కెఎల్ స్వామికి, నాగభైరవ ఆత్మీయ పురస్కారం గిరిబాబు తరుపున రఘుబాబుకి ప్రధానం చేశారు. సభను డాక్టర్ నూనె అంకమ్మరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, కె బాలకోటయ్య, వి ఝాన్సీ దుర్గ, బీరం అరుణ, సింహాద్రి జ్యోతిర్మయి, కేయస్వీ ప్రసాద్, పోతినేని వెంకటేశ్వర్లు, బెజవాడ రామారావు, డాక్టర్ నాగభైరవ ఆంజనేయులు, ఒంగోలులోని కవులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు. అందరి సమక్షంలో పురస్కార ప్రధాన సభ ఘనంగా జరిగింది.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

ఒంగోలు పట్టణానికి చెందిన ప్రముఖ ఇంజనీర్ లింగిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె పావని సాయిచందుల వివాహ వేడుక ఆదివారం ఒంగోలులోని పి.ఎ.జి కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రావణి వెంకటేశ్వర్లు, విజయ గౌరీ,పట్నం తిరుపతయ్య, నిమ్మల శ్రీనివాసులు, తోట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పుల్లలచెరువులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 17)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆదివారం పుల్లలచెరువు మండల కేంద్రములో గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుల్లలచెరువు గ్రామంలోని బిసి కాలనీలో ఇంటింటా పర్యటించి చంద్రబాబు మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా నాయకులు క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించి స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వైయస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలు, దాడులపై పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎప్పటికప్పుడు స్పందించలన్నారు. కేసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి అన్ని విషయాలలో మనకు అండగా ఉంటారని తెలిపారు. కూటమి అరాచకాలను, దాడులను ఎప్పటికప్పుడు సోషల్‌మీడియా ద్వారా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, సర్పంచ్ సత్తిరెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, జానకి రఘు, దినేష్, సచివాలయ కన్వీనర్ గంగరాజు, కాశీంవలి, కోటిరెడ్డి, ఆయా విభాగాల అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్

## సభ్యుల ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 17)

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన కర్ణ కోటిరెడ్డి సతీమణి కర్ణ తిరుపతమ్మ, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ ముఖ్య నాయకులతో కలసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన కర్ణ తిరుపతమ్మ, పాలకమండలి సభ్యులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.





# పుట్టినరోజు వేడుకలు దివ్యాంగుల మధ్య చేసుకోవడం సంతోషంగా ఉంది

## పోతినేని శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులోని సమతా నగర్ లో ఉన్న సూర్య శ్రీ ట్రస్ట్ లో దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, సర్దార్, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సన్మానించారు, పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నా పుట్టినరోజు నాడు రాలేకపోయినందుకు బాధపడ్డానని, ఈరోజు ట్రస్ట్ లో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన మండవ మురళీకృష్ణకి ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.










## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా, ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య





**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 17)**

కొండపి మండలం కె ఉప్పలపాడు గ్రామం నందు పలు వివాహ కార్యక్రమాల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో కలిసి రాష్ట్ర మారటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తమ్మినేని హరిబాబు, రమాదేవిల కుమార్తె బిందు భార్గవి వివాహ వేడుక, గుండపనేని బ్రహ్మయ్య, రవణమ్మల కుమారుడు భరత్ కుమార్, అరికట్ల లక్ష్మీ నారాయణ, వెంకటరత్నంల కుమార్తె కావ్యల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జిల్లా స్థాయి యోగాసన పోటీలను ప్రారంభం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)**

యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న జిల్లా స్థాయి యోగాసన పోటీలను ఆంధ్రకేసరి కాలేజీలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ పీఠ్ ఏపి స్టేట్ ప్రెసిడెంట్ బాలుజీ యోగాచార్య గంధవళ్ల పాల్గొని ఈ పోటీల్లో గెలుపొందిన వాళ్లు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఏషియన్ గేమ్స్‌లో కూడా పార్టిసిపేట్ చేసి ఒలంపిక్స్ దాకా వెళ్ళవచ్చుని యోగాని స్పోర్ట్స్‌లో కలిపారని మూడు శాతం ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ కూడా కల్పించినట్లుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. అలాగే ఈ ప్రోగ్రాంలో హెల్త్ ఆఫీసర్ గంగరాజు నాగేశ్వరరావు, పతంజలి కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి సాధించిన వాళ్లు 21వ తేదీ తాడేపల్లిగూడెంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి వెళ్తారన్నారు. అలాగే సెప్టెంబర్ 25న జాతీయ స్థాయి పోటీలు విజయవాడలో జరుగుతున్నట్టు కార్యక్రమ నిర్వహాకులు సోమా సుబ్బారావు, బోయపాటి రవి, ఉపాధ్యక్షులు అడ్వకేట్ దేవకుమారి, జాయింట్ సెక్రటరీ కె వి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యూనియన్ జండాను ఆవిష్కరించిన పురపాలక సంఘ ఛైర్మన్ మదార్ సాహెబ్**
**సీనియర్ జర్నలిస్టులకు సన్మానం**
**సూర్య కిరణ్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం**






**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 17)**

ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మాచర్ల పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ రోడ్ లోని సిటీ కేబుల్ కార్యాలయం వద్ద నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి విలేకరుల ఐక్యత వర్ధిల్లాలి, జిందాబాద్ ఏపీయూడబ్ల్యూజే,జయప్రదం చేయండి 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంటూ నినాదాలు ఇస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న యూనియన్ జండా వద్దకు చేరుకున్నారు.ఈ కార్యక్రమానికి ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్, బీసీ నాయకులు బృంగా రమణారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని జండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు మాకు ఎంతో అభినాభావ సంబంధం ఉందని ఎల్లవేళలా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ భవనములో సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎలక్ట్రానిక్ మీడియా తరపున సీనియర్ జర్నలిస్ట్ టీవీ9 ఖాసింను, ప్రింట్ మీడియా తరపున సీనియర్ జర్నలిస్ట్ ఎమ్మెస్ నాగేశ్వరరావును శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సభలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,ఐజెయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మాగులూరి రాంబాబులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి యూనియన్ను బలోపేతం చేసుకోవాలని, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈనెల 5న జరిగిన జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేసిన నిరసన కార్యక్రమాల వలన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రెడిటేషన్ మంజూరుకు జీవో జారీ చేసిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మాచర్లలో జర్నలిస్టుల అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం శ్రీశైలం రోడ్లో ఉన్న సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామ్నా రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ మూర్తి, బాహాటం శేషగిరిరాజు, ఇల్లూరి పుల్లారెడ్డి, మణికంఠ, సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి రమేష్, బాలబోయిన పాపారావు, బూతుకూరి రామచంద్రారెడ్డి, దాసరి రాధాకృష్ణమూర్తి, ఓరుగంటి చెన్నకేశవరావు, యర్రగూటి రామచంద్రారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల కేశవ, నంద్యాల చెన్నారెడ్డి, గాజుల ముక్కంటి, పోలేపల్లి ఆనంద్, గట్ల కోటిరెడ్డి, తాటి విజయ్, ఏసుబాబు, తవిటి శ్రీకాంత్, బుట్టి అక్కయ్య, అక్బర్ జాని, ఎల్ సంతోష్, మాచర్ల డానియల్, బంక నాగేశ్వరరావు, యువతరం రవి, పరిమళ విజయ్, ప్రజారక్ష రవి, బొట్ల శ్రీనివాసరావు, శివ, చంద్రారెడ్డి, సాగర్ బాబు, మేడవరపు బ్రహ్మచారి, చిన్న నాయక్, సిటీ కేబుల్ సురేష్, ఇమామ్, సాయి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఐఎన్బి జానీ భాష, బచ్చు రాజ్ కుమార్, కొరట హరిబాబు, బాలబోయిన, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 ప్రారంభం

## క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎస్పీ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)**

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ –2025 పోటీలకు ఒంగోలు మినీ స్టేడియం వేదికైంది. సిద్దార్థ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలను ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ప్రారంభించారు. అనంతరం కరాటే క్రీడాకారులు పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడారంగంలో రాణించాలని ఎస్పీ దామోదర్ అన్నారు. జాతీయస్థాయి పోటీలను ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు అనేక బహుమతులను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ కరాటే అకాడమీ అధ్యక్షులు మండవ మురళి కృష్ణ, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాస రావు (%ా.ా.=%) ,మండవ సుబ్బారావు,కరాటే మాస్టర్ మోహన్ రావు,మారెళ్ళ సుబ్బారావు,వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు,అనంతరం సిద్దార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఎస్పీ ను సత్కరించారు,నేటి సాయంత్రంతో ముగిసే పోటీల్లో గెలుపొందే విజేతలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తో పాటు ఇతర అతిథులకే బహుమతులు అందజేయునున్నట్లు మండవ మురళీకృష్ణ తెలిపారు.












On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com